# మహేంద్ర మ్యాక్స్ పికప్ నూతన వాహనాలు ప్రారంభం

ఒంగోలు, ప్రభాతవార్త



త్రోవగుంట వద్ద మహీంద్ర షోరూంలో మహేంద్ర మ్యాక్స్ పికప్ నూతన వాహనాన్ని మేయర్ గంగాడ సుజాత, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ ప్రభాకర్, సీఈఓ అరుణ్‌తేజలు బుధవారం ప్రారంభించారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన అతిధులుకు మహేంద్ర షోరూమ్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం మ్యాక్స్ పిక్ అప్ 3000 నూతన వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మేయర్ సుజాత మాట్లాడుతూ మహే ంద్ర వాహనం అంటే ప్రజలలో మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ రోజు మహేంద్ర మ్యాక్స్ వాహనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ వాహనం ట్రాన్స్‌ఫోర్టుకు సౌకర్యవంతంగా ఉందన్నారు. మహేంద్ర షోరూమ్ మేనేజర్ వేణుబాబు మాట్లాడుతూ మహేంద్ర మ్యాక్స్ పికప్ వాహనం ముఖ్య అతిధులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ వాహనంలో అత్యధిక ఫీచర్లు కలిగి ఉన్నాయన్నారు. మహేంద్ర మ్యాక్స్ పికప్ అప్ వాహనం ఎల్‌ఎక్ ్స, వీఎక్స్ఐ వేరియంట్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వాహనం మైలేజ్ 17.02 వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, మహేంద్ర షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘమిత్ర హాస్పిటల్ వార్షికోత్సవ సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపు

ఒంగోలు, ప్రభాతవార్త



జిల్లాలో ప్రముఖ హాస్పిటల్ అయిన రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ 11వ వార్షికోత్స వ సందర్భంగా సంఘమిత్ర హాస్పిటల్ వారు బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు హాస్పిటల్ సీఓఓ డాక్టర్ హరికుమార్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సీఓఓ



డాక్టర్ హరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తంతో ముగ్గురు ప్రాణాలను కాపాడగలమని వైద్య సిబ్బందిగా పనిచేస్తున్న మన అందరికి రక్తం యొక్క ప్రాముఖ్యత ఎంత ఉంటుందో తెలుసునని కాబటి వార్షికోత్స వంలో మొదటి కార్యక్రమంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఇందులో పాల్గొని జయప్రదం చేసిన సిబ్బందిని అభినందించారు. ఇదే విధంగా తమ మిత్రులకు, బంధువులకు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలిపి అత్యవసర చికిత్స లకు, ప్రమాదాలకు గురైన వారిని కాపాడాలని తెలియజేశారు. ఈ క్యాంపులో 40యూనిట్లకు పైగా రక్తం సేకరించబడిందని, కార్యక్రమం నిర్వహించిన నవ్యబ్లడ్ బ్యాంకు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివకుమార్, మహేశ్వర్, రామాంజి నాయక్, దేవానంద్, శ్వేత, రవీంద్రారెడ్డి, ఉషాదేవి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

దర్శి, ఆగష్టు 17, ప్రభాతవార్త




దర్శి ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో కురిచేడు రోడ్డులోని సింగంశెట్టి వెంకట నారాయణ, పొదిలి రోడ్డులోని పసుపులేటి అంజమ్మ వారి బంకులపై రైడ్ చేసి సుమారు రూ.3వేలు విలువ చేసే నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు.

# అక్రమంగా దాచిన ఇసుక డ్రంప్ స్వాధీనం

ముండ్లమూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త



ముండ్లమూరు మండలంలోని తూర్పుకంభంపాడు గ్రామంలో ఇసుక డ్రంపు అక్రమంగా నిల్వ చేశారని దర్శి ఎస్‌బీ సీఐ సుందరరామయ్య కి అందిన సమాచారం మేరకు బుధవారం తన సిబ్బందితో వెళి ్ల దాడి చేశారు. 52 టన్నులు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి అక్రమాలకు పాల్పడిన కాంతారావు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి ముండ్లమూరు పోలీసు స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని సీఐ సుందరరామయ్య తెలిపారు. నిల్వ ఉన్న దంపు ఇసుకను వీఆర్వో పున్నారావుకు అప్పచెప్పినట్లు తెలిపారు.

# డిఎంఅండ్‌హెచ్‌ఓను అభినందించిన ఉద్యోగ సంఘ నేతలు

ఒంగోలు టౌన్, ఆగష్టు 17,ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజ్యలక్ష్మిను ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సేవా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు



వరయూరి సుజాత ఆధ్వర్యంలో సంఘ నాయకులు పుష్ప గుచ్చాలతో అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు, జాతీయ కార్యక్రమాల అమలు, ఉద్యోగుల సంక్షేమం విషయంలో డిఎం అండ్‌హెచ్‌ఓ సూ ఫ్రర్తిదాయక పాత్ర నిర్వర్తిస్తున్నారని వారంతా కొనియాడారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

# నూతన గృహప్రవేశ వేడుకల్లో శిద్దా సుధీర్ కుమార్

దర్శి, ఆగష్టు 17, ప్రభాతవార్త



దర్శి హాపీ హోమ్స్‌లో జరిగిన జముకులదిన్నె గ్రామ మాజీ సర్పంచ్ మాగం సుబ్బారావు నూతన గృహప్రవేశం సందర్భంగా జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పారిశ్రామి కవేత్త, వైసీపీ యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,టీడీపీ నాయకులు పుల్లలచెరువు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చొరువతో నెరవేరిన పుల్లలచెరువు

# ప్రజల చిరకాల వాంచ

- తీగలేరు చిన్నకండలేరు కాలువకు రూ.83.78కోట్లు మంజూరు
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డిచే శంకుస్థాపనకు సన్నాహాలు
- నేడు పండుగలా ఊరూరా వైఎస్ విగ్రహాలకు పాలాభిషేకం
- మంత్రి సురేష్ కృషి పట్ల పుల్లలచెరువు ప్రజల హర్షాతిరేకలు
- దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పుల్లలచెరువు మండల ప్రజల చిరకాలకోరిక నెరవేరనుంది

ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు

కరువు రక్కసిలో విలవిలలాడుతున్న పుల్లలచెరువు ప్రజల కన్నీరు తుడుస్తానన్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీని నెరవేర్చి మండల ప్రజల ప్రశంసలు పొందారు. పుల్లలచెరువు ప్రజల చిరకాల వాంచ నేనే తీరుస్తానంటూ పదేపదే చెప్పిన మంత్రి విక్రమార్కుడిలా ప్రయత్నం సాగించి సత్ఫలితం సాధించారు. వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు-5(చిన్నకండలేరు)కాలువ పనులకు రూ.83.78కోట్లు ప్రభుత్వ పరిపాలన ఆమోద ఉత్తర్వులు తీసుకొచ్చి ప్రజల ప్రశంసలు పొందారు. తనకు ఎప్పుడు లేని విధంగా పుల్లల చెరువుప్రజల చిరకాలవాంచ నెరవేర్చడం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆనందం వ్యక్తం చేశారు. తీగలేరు ప్రాజెక్టు పుల్లలచెరువు మండల ప్రజల చిరకాల వాంచను నెరవేర్చాలన్న సంకల్పంతో సీఎం దృష్టికి పలు పర్యాయాలు తీసుకెళ్లి నిధుల మంజూరుకు అనుమతులు ఇవ్వడమే కాకుండా పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా ఉత్తర్వులు, ఆదేశాల ఇవ్వడం పట్ల మండల ప్రజలు సంబరాల్లో మునిగిపోయారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రజల కరువు కాటకాలను దూరం చేసే విధంగా అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి చొరువ పట్ల ప్రజలు ప్రశంసిస్తునారు. పుల్లలచెరువు మండలంలోని 11.500 ఎకరాలు మెట్ట భూముకి సాగునీరు అందించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపనున్న ఈ ప్రక్రియ పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తలరాతలను మార్చే తీగలేరు-5 పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రుణం ఎన్నటికి తీర్చుకోలేనంటూ, ఈ ప్రాంత ప్రజలు జన్మజన్మలకు జగనన్నను గుర్తుపెట్టుకుంటారంటూ మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన పనులన్నింటి కన్న ఈ ప్రాజెక్టు నిధులు మంజూరు కావడం ద్వారా



కలిగిన సంతోషం మాటల్లో చెప్పలేనని అన్నారు. తీగలేరుకు నిధులు మంజూరు కావడం పట్ల గురువారం నాడు పుల్లలచెరువు మండలంలో పండుగలా ఊరూరా ఉన్న వైఎస్ విగ్రహాలకు పాలాభిషేకం చేసేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని అన్నారు.

### సీఎం చేతుల మీదనే శంకుస్థాపన:

దశాబ్దాల చిరకాల వాంచ నెరవేర్చిన మనసున సీఎం జగనన్న చేతుల మీదుగానే తీగలేరు-5 కాలువ శంకుస్థాపన చేయించాలన్నదే మండల ప్రజల కోరిక అని సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి ఆయన అనుమతి కూడా తీసుకుంటానన్నారు. త్వరలో పుల్లలచెరువు మండలంలోని రైతు ప్రతినిధుల బృందంను సీఎం వద్దకు తీసుకెళ్లి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేస్తామన్నారు.

### మంత్రి సురేష్ రుణం జన్మలో తీర్చుకోలేం

### : మండల కన్వీనర్ ఉడుముల శ్రీనివాసరెడ్డి

కరువు కాటకాలతో తల్లడిల్లే తాము గుక్కెడు మంచినీటికి కూడా నోచుకోలేని తమకు కృష్ణాజలాలు పారించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి సురేష్ రుణం జన్మలో మరువలేమని పుల్లల చెరువు మండల వైకాపా కన్వీనర్ ఉడుముల శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చిత్తశుద్ధితో నెరవేర్చిన మంత్రి సురేష్ మండల ప్రజలు హారతులు పట్టి నీరాజనాలు పలకనున్నారని అన్నారు. ఊరూరా జగన్‌మోహన్‌రెడ్డి, సురేష్ ఫ్లెక్సీలు ఏర్పాటులు చేసి ఓ పండుగలా వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేక చేస్తున్నామన్నారు. తీగలేరు-5 వల్ల మండల ప్రజల చిరకాల వాంచ నెరవేరి తమ బ్రతుకుల్లో వెలుగులు నింపనున్న మంత్రి సురేష్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. తీగలేరు-5 పనులకు నిధులు మంజూరు చేయించినందుకు గుంటూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కన్వీనర్లు ఉడుముల శ్రీనివాసరెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి దశ్శాలువాతో పూలమాల వేసి స్వీట్లు తినిపించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కాంట్రాక్టర్ భూమిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# చీమకుర్తికి 24న రానున్న ముఖ్యమంత్రి

- ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన బాలినేని, కలెక్టర్, ఎస్పీ, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి







చీమకుర్తి, ఆగష్టు 17, ప్రభాతవార్త

చీమకుర్తిలో ఈనెల 24న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. దీనికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లను రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం చీమకుర్తిలో పరిశీలించారు. కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, అధికారుల బృందంతో చీమకుర్తి రాగా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు వారికి ఆహ్వానం పలికారు. చీమకుర్తిలో ఈనెల 24న బూచేపల్లి కళ్యాణ మండపం పక్కన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించడానికి రానున్నారు. తదనంతరం బహిరంగసభలో వారు మాట్లాడారు. బహిరంగ సభ కోసం బీవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌ను వారు పరిశీలించారు. హెలిప్యాడ్ కోసం సూర్యనగర వద్ద, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ వద్ద పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బహిరంగ సభ ఏర్పాట్లు, కాంస్య విగ్రహాల ఆవిష్కరణ అజెండాగా అధికారులతో మాజీ మంత్రి బాలినేని చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకుల్, వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, సంతనూతలపాడుపార్టీ దుంపా చెంచిరెడ్డి, దుంపా యలమందారెడ్డి, కౌన్సిలర్లు బీమని వెంకటరావు, పాటిబండ్లగంగయ్య, షేక్ కాజా, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలను

# పట్టించుకునే వారు ఎవ్వరూ..?



పెద్దదోర్నాల, ఆగష్టు 17, ప్రభాతవార్త

ఏ సంస్థ అయినా తనకున్న వనరులను సమర్ధంగా ఉపయోగించుకున్నప్పుడు మాత్రమే అభివృద్ధిలోకి వస్తుంది. వాటిని గాలికి వదిలేస్తే అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంటుంది. మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో ఆర్‌అండ్‌బి సబ్ ఇంజనీరు కార్యాలయం బవనం ఉపయోగించక శిదిలావస్థకు చేరుకుంది. పశువుల ఆసుపత్రి పక్కన ఉన్న వీఆర్వో భవనం కూడా అదే పరిస్థితి. ఇక వ్యవసాయ మార్కెట్ భవనాలను ఉపయోగించకపోవడం తో గోడౌన్లు శిధిలావస్థకు చేరాయి. ఒక దానిని మాత్రం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఉపయోగించకుండానే అలంకార ప్రాయంగా ఉంది. ఇక ఉపాధ్యాయుల కోసం నిర్మించిన మండల వనరుల కేంద్రం భవనం ప్రారంభానికి నోచుకోకుండానే నిరూపయోగంగా శిధిలావస్థకు చేరుకుంది ప్రారంభోత్స వానికి సిద్దమై నక్స లైట్లు పేల్చడంతో శిధిలమైన ఎంపీడీఓ కార్యాలయ భవనం పట్టించుకునే వారే లేరు. ఈ భవనాన్ని



గాలికొదిలేశారు. ఇక మండల రెవెన్యూ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీఓ కార్యాలయ భవనం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఈ భవన నిర్మాణం చేపట్టి ప్రారంభోత్స వానికి చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదేశాల జారీ చేస్తే పట్టించుకొనే అధికారులు కరువయ్యారు. మరి ఇక్కడ ఎవరి లోపం..? ఎందుకు ఈ ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తేలేకపోయారు. ప్రజలు మాత్రం అవస్థలతో అల్లాడుతున్నారు. నాయకులు మాత్రం చేస్తారు చూద్దాం అనే ధోరణి తోటి కాలం గడిచిపోతుంది. అధికారులు, పాలకులు మాట వినక, వారికై వారు చేయక ఎంత కాలం ఇలా సాగుతుందో వేచి చూద్దాం.






# ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

అద్దంకి, ఆగష్టు 17, ప్రభాతవార్త



అద్ ్దంకి పట్టణంలో ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్నారనే ఫిర్యాదులపై వెంకటశివసాయి ట్రేడర్స్‌లో రు.33750లు విలువ చేసే ఎరువులను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. అదే విధంగా సరైయిన ధృవప్రతాలు లేని కారణంగా అదే షాపులో రు.108000లు విలువ చేసే పురుగు మందుల అమ్మకాలను కూడ నిలుపుదల చేశారు. అదే విధంగా ఆంజనేయట్రేడర్స్‌లో రూ.85000లు విలువ చేసే పురుగుమందుల అమ్మకాలను కూడ నిలుపుదల చేశారు. ఈ తనిఖీలో విజిలెన్స్ అధికారులు లక్ష్మారెడ్డి, ఆయన మండల వ్యవసాయాధికారి ఎ.ఒ. కొరపాటి వెంకటకృష్ణ, రెవిన్యూ అధికారులు, ఉన్నారు.

## వైభవంగా పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

నాగులుప్పలపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త



హనుమాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ తల్లి నూతన దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. యజ్ఞాలు, హోమాలు నిర్వహించి కలశ ప్రతిష్ఠ అమ్మవారి విగ్రహాన్ని వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రతిష్ఠించారు. సుమారు రూ.25లక్షలతో నిర్మించిన పోలేరమ్మ తల్లి ఏవాలయంలో కామేపల్లి వంశీయుల స్వర్గీయ డాక్టర్ కామేపల్లి వెంకట రమణారావు కుమారులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సీతారా మయ్య, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర దంపతుల చేతుల మీదుగా అర్చకులు ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు వీరయ్య, బాలిన సీతయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## 20న జాబ్‌మేళా

ఒంగోలు టౌన్, ఆగస్టు 17,ప్రభాతవార్త

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సీడాప్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వెలుగు టిటిడిసి సెంటర్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. టెక్ మహేంద్ర,గూగుల్,ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి,అమెజాన్,గ్రీన్‌టెక్ కంపెనీలలో వివిధ పోస్టులకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లమా,బిటెక్ చదివిన వారు అర్హులని తెలిపారు. జిల్లాలో 18-30 సంవత్సరాల వయస్సుగల గ్రామీణ ప్రాంత యువతీ యువకులు బయోడేటా, విద్యార్హతల ప్రతులతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు తప్పని సరిగా మాస్క్ ధరించి కోవిడ్ నిబంధనలు పాటించాలని, మరిన్ని వివరాలకై 9502227856, 9705774610, 8074412692 సెల్ నెంబర్‌లు సంప్రదించాలని తెలిపారు.

## పేద కుటుంబానికి ఆసరా

ఒంగోలు టౌన్, ఆగస్టు 17,ప్రభాతవార్త



నాగులుప్పలపాడు మండలం చవటపాలెం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి రాచపూడి నగేష్ భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి క్రింద పడగా నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమ య్యాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు గమనించిన సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సర్దార్ బాషా ప్రవాస భారతీయుల సహకారంతో వీల్‌ఛైర్, నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, డాక్టర్ మొగిలి దేవప్రసాద్ పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై కొరడా

ఒంగోలు టౌన్, ఆగస్టు 17,ప్రభాతవార్త

మద్య నియంత్రణ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నా అక్కడక్కడా బెల్ట్ షాపులు అశాంతి రేపుతున్నట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో రగడ చేస్తున్నవారితో జనం విసిగిపోయారు కూడా.మండలంలోని కరవది గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం నాడు బెల్ట్ షాపుల న్యూసెన్స్ సమాచారం అందుకున్న ఎక్సైజ్ సెబ్ అధికారులు మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకోవడమే కాక గట్టి వార్నింగ్ ఇవ్వడం జరిగింది.ఇదే విషయమై పౌర సమాజం కన్వీనర్ జి నరసింహారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్దేశాలకు గండికొట్టే విధంగా వ్యవహరించడం తగదని,అక్రమ మద్యం వ్యాపారానికి స్వస్తి పలికి మంచి ఉపాధి చూసుకోవాలన్నారు.మద్యానికి బానిసైన వారు డీ-ఎడిక్షన్ సెంటర్‌లో కౌన్సిలింగ్ తీసుకొని ఆరోగ్యవంతులుగా మారి కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు.

## మాస్క్ ధరించడాన్ని విస్మరిస్తారా

ఒంగోలు టౌన్, ఆగస్టు 17,ప్రభాతవార్త

కరోనా కష్టాలు కళ్ళారా చూసి కూడా మాస్క్ ధరించాలన్న విషయాన్ని విస్మరించడం బాధాకరమే.గత రెండు మాసాలుగా దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న స్థితి గమనించి కూడా నిర్లక్ష్యం వహించడం సరికాదనే చెప్పాలి. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలు, జాబ్‌మేళా, శిక్షణా తరగతులలో మాస్క్ ధరి ంచడం తప్పనిసరి చేయడాన్ని బట్టి పరిస్థితులు అర్థం చేసుకోవాలి. నిర్లక్ష్యం వహించి కరోనా బారిన పడితే మిగతా వారిని ఇబ్బందులకు గురిచేస్తామని తెలుసుకోవాలి. కుటుంబ బాధ్యతలను గుర్తుచేసు కుంటూ సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ మాస్క్ ధరించాలని ఆశిద్దాం.

## సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యడవల్లి ఎంపీటీసీ రంగబాబు



కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని ఎడవల్లి ఎంపీటీసీ రంగబాబు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో గోదిన నమిత పెళ్లి కుమార్తె చీరె, జాకెట్ బహుమతిగా ఎంపీటీసీ ఎడవల్లి వట్టివేళ్ళ రంగబాబు అందజేశారు.

## 19న ఉచిత కంటి వైద్య శిబిరం

గిద్దలూరు టౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త

గిద్దలూరులోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గం॥లకు కర్నూలులోని శ్రీ చక్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిసు_న్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు జి. రవీంద్రారెడ్డి తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున విశ్రాంత ఉద్యోగుల ఈ అవకాశాని ్న సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నిబంధనలకు లోబడి గనుల కార్యకలాపాలు జరిగేలా పర్యవేక్షణ

- కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

చీమకుర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త

పర్యావరణ నిబంధనలకు లోబడి గనుల కార్యకలాపాలు జరిగేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటుందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. చీమకుర్తి మండలం బూదవాడలో 9,417 హెక్టార్లలో మెస్సర్స్ అర్చనా గ్రానైట్స్ కంపెనీ, చీమకుర్తిలో 10,619 హెక్టార్లలో మెస్సర్స్ మణికంఠ మినరల్స్ కంపెనీ బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ తవ్వకాలు చేపట్టడానికి బుధవారం చీమకుర్తి మండలం ఆర్‌ఎల్‌పురం గ్రామంలోని రామతీర్థం సెంటరులో ఉన్న నెల్లూరు, ప్రకాశం జిల్లా గ్రూపు ఒకేషనల్ ట్రైనింగ్ సెంటరులో కలెక్టర్ దినేష్‌కుమార్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ రెండు కంపెనీల తవ్వకాల వల్ల ప్రభావితమయ్యే గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలను చెప్పారు. కొత్తగా మైనింగ్ వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి కాబట్టి ఈ కంపెనీల కార్యకలాపాల వల్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్థానికులు తెలిపారు. అయితే కాలుష్య నియంత్రణకు ఈ కంపెనీలు తగిన చర్యలు తీసుకునేలా అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని వారు కోరారు. స్థానికులకు తాగునీటి వసతులు కల్పించేలా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. గ్రానైట్ వ్యర్థాల నిర్వహణకు ప్రత్యే డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని వారు అభ్యర్థించారు. ప్రభావిత గ్రామాలకు ప్రత్యేకంగా ట్రాక్టర్లను కూడా కేటాయించాలని, రోడ్లకు



ఇరువైపులా మొక్కలు నాటించాలని అధికారులను కోరారు. ట్రక్కులలో టవర్ టన్నేజీ వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, పరిమితికి మించి రవాణా చేయకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. రోడ్లపైన భారీ వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగిప్రాణనష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని చక్క దిద్దాలని కలెక్టర్‌ను వారు అభ్యర్థించారు. అనంతరం ఈ క్వారీల యజమాని భరత్ మాట్లాడుతూ క్వారీ చుట్టూ, రహదారులు వెంట చెట్లు నాటిస్తామని అన్నారు. బూదవాడకు ట్రాక్టరు కేటాయిస్తామని, అవసరమైన గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. స్థానికులకు జీవనోపాధి మెరుగు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ మైనింగ్ కార్యకలాపాలు నిబంధనల మేరకు జరిగేలా చూస్తామన్నారు. ఓవర్ టన్నేజీని నివారిస్తామని, స్థానికంగా డంపింగ్ యార్డు అవసరాన్ని తీర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో నాణ్యతను నిరంతరం రియల్ టైమ్‌లో పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మైనింగ్ కంపెనీలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు నాగిరెడ్డి, ఆర్డీఓ విశ్వేశ్వరరావు, తహాశీల్దార్ మధుసూదన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే రాంబాబు





గిద్దలూరు టౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన లబ్ది దారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో బుధవారం సాయంత్రం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాత్రి వరకు సాగింది. గ్రామంలోని గడప గడప వద్దకు వెళ్ళి లబ్ధిదారులతో ఎమ్మెల్యే అన్నా స్వయంగా మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత మూడేళ్ళుగా ఆయా కుటుంబాలకు చేస్తున్న లబ్ధిని ఆయన వివరించారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు వైఎస్సార్ సామాజిక పెన్షన్లు, విద్యార్థులకు అమ్మబడి, విద్యాకానుక, వసతి దీవెన, ఫీజు రీఎంబర్స్‌మెంట్, జగన్న గోరుముద్ద, రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, వడ్డీలేని రుణాలు, ఉచిత పంట భీమా, సున్నా వడ్డీ చెల్లింపు, యువతకు వాహనమిత్ర, కాపు నేస్తం, జగనన్న తోడు, జగనన్న చేదోడు, ఈబిసి నేస్తం, ఇలా పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అధికారులు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక రకంగా లబ్ది జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ప్రజలు సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గిద ్దలూరు ఎంపిపి కడప లక్ష్మి, జడ్పీటీసీ బుడతా మధు సూధనరావు, మాజీ ఎంపిపి కడప వంశీధరరెడ్డి, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, సర్పంచ్ జంపారపు భాస్కర్, ఎంపిటిసి కమ లమ్మ, పిడుగు శ్రీనివా సరెడ్డి, ముల్లా ముస్తఫా, గిద్దలూరు నియోజకవర్గం లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నగర పంచాయితీ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వాలంటీర్ తీరుపై ఆగ్రహం :**

ఉయ్యాలవాడ గ్రామంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంచానికే పరిమితమైన ఒ వృద్ధుని వృదా ్యప్య పెన్షన్‌ను వికలాంగుల పెన్షన్‌గా మార్పు చేయడంలో నిర్ల_క్ష్యం వహించిన అధికారుల తీరుపై ఎమ్మెల్యే అన్నా రాంబాబు అసంతృప్తి వ్యక్త ం చేశారు. మంచంపైనే ఉన్న ఆ వృద్ధునికి.. వికలాంగుల పెన్షన్‌గా మార్పు చేసి మంజూరు చేస్తే అతని ప్రభుత్వం నుండి రూ.5 వేలు వచ్చేందని .. ఇలా చేయకపోవడానికి కారణం ఏమిటంటూ వాలంటీర్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పెన్షన్‌ను మార్పు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# చెంచుల గూడేలలో మౌలిక సదుపాయాలు కల్పనపై శ్రద్ధ పెట్టాలి

- కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు

చెంచు ప్రజల గూడేలలో మౌలిక సదుపాయాలు కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. ఆ ప్రాంతాలలో సంక్షేమ, అబివృద్ది కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై బుధవారం ఆయన సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. చెంచుల గూడేలలో రోడ్లు, తాగు నీరు, విద్యుత్,విద్య, వైద్య, సదుపాయాలు, వారికి గృహనిర్మాణం, అటవీ హక్కులు, ఉపాది పనులు కల్పించడం, ఆధార్ కార్డులు మంజూరు చేయడం, జీవనోపాధి మెరుగుపరచడంపై ఈ సందర్భంగా కలెక్టర్ చర్చించారు. జిల్లాలో అర్ధవీడు, దోర్నాల, గిద్దలూరు, మార్కాపురం, పెద్దారవీడు, పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాలో ్ల 13,321 మంది చెంచులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో 33 గ్రామ సచివాలయాలు ఉన్నందున ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వారికి వర్తించేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాంతాలలో ఐటీడీఏ ద్వారా కల్పించిన తాగునీటి వనరుల నిర్వహన బాధ్యతను ఆర్‌డబ్ల్యూఎస్ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.చెంచు గూడేలలో విద్యుత్ సదుపాయాలు కల్పించేలా జిల్లా అటవీ అధికారితో సమన్వయం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ సభలు పెట్టి అటవీ హక్కులు కల్పించే ప్రక్రియను పూర్తి



చేయాలని కలెక్టర్ చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం చెంచులలో అక్షరాస్యత 40 శాతమే ఉందని, దీనిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చెంచులకు ఆధార్ కార్డులు జారీ చేయడానికి ఆయా ప్రాంతాలలో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌ఓ విగ్నేష్, ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి, ఎస్సీ సంక్షేమ,సాధికారిత అధికారి జగన్నాధరావు, డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మీ, డీసీహెచ్‌ఎస్ ఎస్‌ఎన్ మూర్తి, డ్వామా పీడీ శీనారెడ్డి, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, డీఈఓ విజయభాస్కర్, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ కొండయ్య, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఎకనాలెడ్జ్‌మెంట్ త్వరగా పూర్తిచేయాలి

కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బ్ధిదారుల నుండి డిజిటల్ ఎకనాలెడ్జ్‌మెంట్ త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ నారాయణ రావు సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. బుధవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో సచివాలయ, వార్డు సంక్షేమ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సంబంధిత లబ్ధిదారుల నుండి తప్పక బయోమెట్రిక్ తీసుకోవాలన్నారు. పథకాల ద్వారా లబ్ది పొందిన వారిలో బయోమెట్రిక్ వెంటనే పూర్తి చేయాలన్నారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించుటకు వారికి పథకాల పలాలు సత్వరమే అందునట్లు చూచుట సంక్షేమ కార్యదర్శుల బాధ్యత అని అన్నారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి వెంటనే రుణం అందున్ననట్లు చూడాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మెప్మా టీఎంసీ రఘు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్, 12వ వార్డు సంక్షేమ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కనిగిరి నియోజకవర్గంలో పర్యటించనున్న రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు



కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త

18,19,20వ తేదీల్లో కనిగిరి నియోజకవర్గంలో పర్యటించనున్న రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పర్యటించ నున్నారు. వైసీపీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. కనిగిరి నియోజకవర్గంలో వివాహ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి

పామూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త



కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు పామూరు పువ్వాడి ఫంక్షన్ హాల్‌లో బొట్లగూడూరు గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మేనల్లుడు కాకుమాని శ్రీహర్ష, పావనిల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తన పాతమిత్రులు, టీడీపీ కార్యకర్తలతో పాటు వైసీపీ శ్రేణులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింలకూరు సర్పంచ్ మలినేని శ్రీనివాసులు, తూర్పుకోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, 8వ వార్డు మెంబరు ఉప్పలపాటి హరిబాబు, కంభాలదిన్నె ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ

కొమరోలు, ఆగస్టు 17, ప్రభాతవార్త



ఐసిడిఎస్ సిబ్బంది, పోలీసు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టం పట్లప్రజల్లో అవగామన కొరకు కొమరోలులో ర్యాలీ నిర్వహించి కొమరోలు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మానవహారం ఏర్పడి 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేస్తే దాన్ని బాల్య వివాహంగా పరిగణించి ఆ వివాహం చేసిన తల్లిదండ్రులు, పెళ్లికుమారుడు, పెళ్లిలో పాల్గొన్న బంధువులు, పురోహితులు దానిలో పాల్గొన్న ప్రతి ఒక్క వ్యక్తి కూడా బాల్య వివాహ నిరోధక చట్టం కింద కేసు నమోదై శిక్షార్హులవుతారని, మైనర్ బాలికలకు వివాహం చేయరాదని, బాలులతో బాలికలను కూడా భాగా చదివించి ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా చేసి వివాహాలు చేయాలని తద్వారా వారి జీవితాలు బాగుపడతాయని కొమరోలు ఎస్సై వి.సాంబశివయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజమ్మలు ప్రజానీకానికి తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో కొమరోలు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ దంపతులు

కొమరోలు, ఆగస్టు 17, ప్రభాతవార్త

కొమరోలు మండలం సూరవారిపల్లె పంచాయతీలోని బెడుసుపల్లె గ్రామంలో పోతురాజు పోలేరమ్మ పట్టాభిరామస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి కొమరోలు ఎపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్ల తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

## విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న టీడీపీ ఇంఛార్జి ముత్తుముల

కొమరోలు, ఆగస్టు 17, ప్రభాతవార్త



కొమరోలు మండలం సూదిదేవరపల్లె పంచాయతీలోని బెడుసుపల్లె గ్రామంలో శ్రీపోతురాజు, పోలేరమ్మ వార్ల విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పండితలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్ల తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూలే వారి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త



కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీలోని రాగిమానిపల్లి గ్రామానికి చెందిన మూలే చిన్న కొండయ్య కుమారుడు రాజమోహన్‌రెడ్డి, ఆదిలక్ష్మీల వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర నాయకులు కదిరి బాబురావు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూలే ఏడుకొండలు, ఎనిమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వై.వెంకటరెడ్డి, ఎనిమిరెడ్డి రాజమోహన్‌రెడ్డి, ఎనిమిరెడ్డి బాలకోటయ్య, అంజిరెడ్డి, టి.కృష్ణారెడ్డి, జగన్‌రెడ్డి, రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్,ముత్యాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం

శ్రీశైలం - 518101, నంద్యాల జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ & సీల్డు టెండర్ ప్రకటన

ఆర్.సి.నెం.కె1/5190/2022 తేది.15.08.2022

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం నందు నిర్వహించు యాగములకు మరియు ఇతర కైంకర్యములకు అవసరమైన ఎండు కోత కర్రల సరఫరా చేయుటకు గాను (ఒక సంవత్సర కాలము) అనగా తేది 01.10.2022 నుండి 31.09.2023 వరకు సీల్డ్ మరియు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్లు కోరబడుచున్నది. టెండరు నిబంధనలు, అర్హతలు, ధరావత్తు, మొదలగు. వివరములకు తేది 20.08.2022 నుండి ఈ-ప్రొక్యూర్మెంట్ www.apeprocurement.gov.in, మరియు దేవస్థానము PressRoom ద్వారా తెలుసుకొనవచ్చును. ఇతర వివరముల కొరకు పండితరం విభాగము వారి ఫోన్ నెం. 8309038544 ద్వారా కార్యాలయ వేళలలో సంప్రదించగలరు.

యస్.లవన్న
డిప్యూటి కలెక్టర్ &
కార్యనిర్వహణాధికారి

